ఈమె పేరు చిలుకూరు రమణమ్మ. కమ్మ సామాజిక వర్గం. దొర్నిపాడు మండలం అమ్మిరెడ్డి నగరం. ఈబీసీ నేస్తం పథకం కింద వరుసగా రెండుసార్లు రూ.15 వేల చొప్పున అందింది. ఈ మొత్తనికి తోడు స్త్రీనిధి, సున్నావడ్డీ, బ్యాంకు లింకేజీల రూపంలో మరో రూ.50 వేల దాకా ఆర్థిక సాయం అందడంతో ఇంటి వద్దే బంకు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తోంది. మూడో విడత కూడా రూ.15 వేలు వస్తుం



దని, ఈ సాయం తన వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగ పడుతుందని ఆమె చెబుతోంది.

ఈమె ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామానికి చెందిన ప్రభావతి. నిరుపేద వైశ్య కులస్తురాలు. 'ఈబీసీ నేస్తం పథకం ద్వారా రూ.15 వేలు వస్తుందని, వలంటీర్ వచ్చి ఆధార్ కార్డు ఇవ్వమని అడిగితే మొదట నమ్మలేదు. నగదు అకౌంట్‌లో జమ అయిందని మెసేజ్ రావడంతో సంతోషమేసింది. రూ.15 వేల చొప్పున రెండు సార్లు సాయం తీసుకున్నా. ఇప్పుడు



మూడోసారి కూడా వచ్చింద'ని వలంటీర్ చెప్పాడు. ఈ డబ్బుతో జీవనోపాధి మెరుగుపరుచుకుంటా' అని ధీమాగా చెబుతోంది.

అగ్రవర్ణ పేదలకు నేస్తం

- వరుసగా మూడో ఏడాది 'ఈబీసీ నేస్తం'
- అగ్రవర్ణాల్లోని పేద మహిళలకు ఆర్థిక సాయం
- మేనిఫెస్టోలో చెప్పకపోయినా పథకం అమలు
- ఏటా రూ.15 వేలు అందజేత
- నేడు బనగానపల్లెలో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్న సీఎం
- ఈ విడతలో 15,164 మంది ఖాతాల్లో రూ 22.74 కోట్లు జమ

కులం చూడం.. మతం చూడం.. ప్రాంతం చూడం. అర్హత ఉన్న పేదవాడికి ప్రభుత్వం తరపున సాయమందించేడమే తమ లక్ష్యంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వక పోయినా.. మేనిఫెస్టోలో పెట్టకపోయినా పేదవాడు ఎక్కడున్నా పేదవాడే అని, వారికి కూడా ఆర్థిక చేయూత నిచ్చేలా అగ్రవర్ణ సామాజిక వర్గాల్లోని పేద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఈబీసీ నేస్తం పథకాన్ని తీసుకొచ్చారు. 45 ఏళ్లు పైబడిన కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ తదితర అగ్ర కులాల మహిళలకు ఏటా రూ.15 వేలు అందిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు విడతలుగా నగదు జమచేయగా, మూడో దఫా గురువారం బనగానపల్లెలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు.

– ఆళ్లగడ్డ/నంద్యాల (అర్బన్)

నియోజకవర్గాల వారీగా మూడో విడత నిధుల మంజూరు ఇలా..

నియోజకవర్గం	లబ్ధిదారులు	జమ అవనున్న మొత్తం
ఆళ్లగడ్డ	3082	రూ.4,62,30,000
బనగానపల్లె	3451	రూ.5,17,65,000
డోన్	1933	రూ.2,89,95,000
నందికొట్కూర్	1567	రూ.2,35,05,000
నంద్యాల	2650	రూ.3,97,50,000
పాణ్యం	644	రూ.96,60,000
శ్రీశైలం	1837	రూ.2,75,55,000
మొత్తం	15164	రూ.22,74,60,000

ఓసీ కులాల్లోని పేద మహిళలకు ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈబీసీ నేస్తం పథకం ప్రవేశ పెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకే పథకాలు వస్తాయనుకున్న అగ్రవర్ణ పేదలు తమ కోసం కూడా పథకాలు ప్రవేశపెట్టడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 45 ఏళ్లు పైబడిన కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ తదితర అగ్ర కులాల్లోని పేద మహిళలను పథకానికి ఎంపిక చేశారు.

సాయం సద్వినియోగం

ఈ పథకం ద్వారా అందిన డబ్బును ఉపయోగించుకోవడంలో అగ్రవర్ణ పేద మహిళలకు పూర్తి స్వేచ్ఛనిస్తూనే వారి జీవనోపాధి మార్గాలను మెరుగుపరుచుకునేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది. గేదెలు, ఆవులు, పొట్టేళ్ల పెంపకంతో పాటు కిరాణా షాపులు, చీరల, రెడీమేడ్ దుస్తుల వ్యాపారం తదితర జీవనోపాధి మార్గాలను ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా రుణం పొందేలా తోడ్పాటును అందజేస్తున్నారు.

నంద్యాల జిల్లాలో మూడేళ్లలో 'వైఎస్సార్ ఈబీసీ నేస్తం' లబ్ధి వివరాలు

సంవత్సరం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
2021-22	14240	21.359
2022-23	15090	22.635
2023-24	15164	22.746

మూడు విడతల్లో రూ.66.74 కోట్లు అందించాం

వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా జిల్లాలోని 44,292 పేద మహిళలకు మూడు విడతల్లో రూ.66.74 కోట్లు నగద వారి ఖాతాల్లో జమ అయ్యింది. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు ఏడాదికి రూ.15వేలు చొప్పున రెండేళ్ల పాటు రూ.30వేలు వారి ఖాతాల్లో జమ చేశాం. మూడో విడతను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గురువారం బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో నగదును జమ చేయనున్నారు. మొత్తం రూ.45వేలు వారి ఖాతాల్లో జమైనట్లే.

–వెంకటలక్ష్మి, జిల్లా బీసీ వెల్ఫేర్ ఈడీ, నంద్యాల

మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

నంద్యాల(అర్బన్): తెలుగు బాషలో రామాయణాన్ని రచించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేయాలని కుమ్మరి శాలివాహనుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ బలరాముడు కోరారు. స్థానిక సాయిబాబానగర్‌లోని జిల్లా కార్యాలయంలో కవయిత్రి మొల్లమాంబ 585వ జయంతి సందర్భంగా సంఘం నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు మద్దయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, దస్తగిరి, గురున్నాథ్, పట్నం రాముడు, పొన్నాపురం జగదీష్ పాల్గొన్నారు.

గేట్ వసూలు రద్దుపై హర్షం

నంద్యాల(అర్బన్): ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, నంద్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా చొరవతో పట్టణంలోని చిరువ్యాపారులకు రోజువారి గేట్లు రద్దు చేయడం హర్షనీయమని చిరువ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఆకుమల్ల రహీం తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం చైర్‌పర్సన్ మాబున్నిసాను కలిసి అభినందనలు తెలిపారు. పలు చోట్ల అడపాదడపాగా గేట్లు వసూలు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ కోరారు. నాయకులు అన్వర్, మన్సూర్, సంజీవరావు, చంద్రపాల్, ప్రసన్నకుమారి, రహంతుల్లా ల్గొన్నారు.

గురు వైభవోత్సవం అవార్డులకు ఎంపిక

మహానంది: దేవస్థానంలో వేదపండితులుగా పని చేస్తున్న చెందూరి రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ గురు వైభవోత్సవం -2024 అవార్డులకు ఎంపికయ్యారు. వీరికి గురువారం మంత్రాలయంలో అవార్డులు ఇవ్వనున్నారు. ఈ మేరకు మంత్రాలయంలోని యోగీంద్ర మండపంలో గురువారం జరిగే కార్యక్రమంలో వారికి అవార్డులు అందించి సత్కరించనున్నారు. వీరి ఎంపిక పట్ల మహానంది ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈఓ ఓంకారం వెంకటేశ్వరుడు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

క్లుప్తంగా

ఆయిల్‌పామ్ సాగు ప్రయోజనం

గోస్పాడు: ఆయిల్ పాం సాగు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ మహదేవయ్య, డిప్యూటీ మేనేజర్ రమణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జిల్లెల్ల రైతు భరోసా కేంద్రంలో బుధవారం వ్యవసాయాధికారి స్వప్నికారెడ్డి అధ్యక్షతన ఆయిల్‌పాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పంట సాగు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లా ఉద్యానశాఖ నుంచి సబ్సిడీ లభిస్తుందన్నారు. పంట మధ్యలో అంతర్‌పంటలు వేసుకోవడానికి, ఆయిల్ పాం పంటకు అయ్యే ఎరువుల ఖర్చును రైతులకు సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు. వచ్చే దిగుబడిని పతాంజలి కంపెనీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే ధరకే రైతులకు చెల్లిస్తుందని చెప్పారు. ఆసక్తిగల రైతులు ఆర్బీకేల్లో సంప్రదించాలని కోరారు.

సీఏఏ పై అపోహలు వద్దు

నంద్యాల(వ్యవసాయం): సిటిజన్ షిప్ అమెండ్‌మెంట్ ఆక్ట్ పై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, తూము శివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ సవరించిన పౌరసత్వ బిల్లు 2019 డిసెంబర్ 30న చట్ట సభల్లో ఆమోదించబడిందని, ఈ చట్టాన్ని ఈనెల 12వ తేదీ నుంచి ఆచరణలో పెట్టారని చెప్పారు. ఈ చట్టంపై విపక్షాలు అనవసర దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 2014కు ముందు హిందువులు పాకిస్తాన్,ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన హిందూ, బౌద్ధ, క్రిస్టియన్‌లకు దేశ పౌరసత్వం కల్పించడమే చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. నాయకులు అభిరుచి మధు, ప్రసాద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాలికల సంక్షేమానికి ప్రభుత్వ చర్యలు



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): బాలికల సంక్షేమం వారి చదువుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చర్యలు చేపట్టారని రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, సినీ నటుడు మంచు మనోజ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో భేటి బచావో.. భేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంచు మనోజ్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలను రక్షించడం చాలా ముఖ్యమన్నారు. అనంతరం మనోజ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న లత, నంద్యాల అర్బన్ సీడీపీఓ చంద్రకళ, బాలికా శిశు అభివృద్ధి అధికారి నాగసువర్చల, తిరుపతిరావు, మదర్‌సొసైటీ నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.


ఏడుగురు బైండోవర్

మహానంది: బసవాపురం గ్రామానికి చెందిన ఏడుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు. శ్రీనివాసులు, కోటకొండ రహిమాన్‌తో పాటు మరో ఐదు మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. వీరిని తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి రూ. రెండు లక్షల సొంత పూచీకత్తుపై విడుదల చేశామన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచామన్నారు.

తరగతి గదుల ప్రారంభం

శిరివెళ్ల: యర్రగుంట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల 2 అదనపు తరగతి గదులను సర్పంచు అయ్యలూరి సుభహాన్ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నాడు-నేడు కింద రూ. 24 లక్షలు మంజూరయ్యాన్నారు. అలాగే ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల తరగతి గదుల నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. గదుల నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు అవస్థలు తప్పుతాయన్నారు. వారికి మరింత నాణ్యమైన బోధన అందుతుందని, అలాగే సౌకర్యాలన్నీ అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచు సత్తార్ ప్రతాపరెడ్డి, ఎంపీటీసీ నసిమూన్‌బీ, హెచ్ఎం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కెపాసిటర్ బ్యాంకు ఏర్పాటు



కెపాసిటర్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

రుద్రవరం: మండలంలోని చిన్నకంబలూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో కొత్తగా రూ.18 లక్షలతో విద్యుత్ కెపాసిటర్ బ్యాంకు ఏర్పాటు చేసినట్లు ఏఈ రాఘవేంద్రా రెడ్డి తెలిపారు. ఏఈ మాట్లాడుతూ సబ్‌స్టేషన్ పరిధిలో అప్పుడప్పుడు లో ఓల్టేజీ సమస్య తలెత్తుతుండటంతో వినియోగదారుల కోరిక మేరకు కొత్త విద్యుత్ కెపాసిటర్ బ్యాంకు ఏర్పాటు చేయగా ఏడీ రవికాంత్ చౌదరి బుధవారం ప్రారంభించారని చెప్పారు.

మహిళల అభ్యున్నతికే ప్రాధాన్యం

- మహిళలకు రూ.4.81 కోట్ల మెగా చెక్కు అందజేత



రుద్రవరంలో మహిళలకు మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బిజేంద్రా రెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి

రుద్రవరం: మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు వారిపేరున అందజేస్తున్నారని ఏపీ జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో 45-60 ఏళ్లలోపు ఉన్న బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ మహిళలకు చేయూత పథకం కింద 2,564 మందికి రూ.4.81కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ సొమ్ముకు సంబంధించిన మెగా చెక్కును అందించేందుకు వైఎస్సార్ క్రాంతి పథం,వివిధ శాఖల అధికారులు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ గంగిశెట్టి తిమ్మయ్య, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేస్తానని చెప్పారు. అధికారంలోకి రాగానే ఆ హామీని నెరవేర్చడంతో పాటు వారికి సున్నా వడ్డీ సౌకర్యం కల్పించి మాట నిలబెట్టుకున్నారు.అలాగే 45 ఏళ్లు పైబడిన వారికి చేయూత కింద ఏడాదికి రూ.18,750 నాలుగు విడతలుగా అందించారని వివరించారు. అనంతరం మహిళలకు రూ.4.81 కోట్ల మెగా చెక్కును అందించారు. చివరగా మహిళలతో కలిసి సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీడీఓ రామచంద్ర, ఏపీఎం కల్పలత, ఎంపీపీ బాలస్వామి, జెడ్పీటీసీ మాధవి, సర్పంచులు విజయలక్ష్మి, వెంకటేష్, ఏలీసా,పార్టీ మండల అధ్యక్షులు ప్రసాదరెడ్డి, సచివాయాల మండల కన్వీనర్ పాణ్యం నాగేష్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి,దేవగుడి జాకీర్, కొల్లం



సమావేశంలో పాల్గొన్న మహిళలు

పుల్లయ్య, మధు, హరినారాయణ, బాలీశ్వర్‌రెడ్డి, గుండా నరసింహయ్య, నాగముని, ఎర్రన్న, రాజ్ కుమార్, శేషు, చంద్ర,నరసింహుడు,నరసింహారెడ్డి ఉన్నారు.



మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, పీపీ నాగిరెడ్డి

మహిళలకు ఆర్థిక స్వావలంబన

నంద్యాల(సిటీ): మహిళల స్వావలంబనకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 45- 60 సంవత్సరాల మధ్యనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఏటా రూ.18,750, ఈబీసీ మహిళలకు రూ.15వేల ఆర్థిక సాయాన్ని నాలుగు దఫాలుగా అందించిందని ఎమ్మెల్యే శిల్పా రవి అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్‌లో నంద్యాల నియోజకవర్గ స్థాయి వైఎస్సార్ చేయూత 4వ విడత చెక్కులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 14,308 మందికి నాలుగవ విడతలో రూ.26.82 కోట్లు విడుదల చేసిందన్నారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకు వస్తుందా అని ప్రశ్నించారు. అనంతరం ఏపీ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసిందేమీ లేదని పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని చెబుతూనే కేంద్రంతో



సమావేశానికి హాజరైన లబ్ధిదారులు

పొత్తులు పెట్టుకున్న దుష్ట చతుష్టయానికి ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా, కమిషనర్ నిరంజన్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, డైరెక్టర్లు శశికళారెడ్డి, చంద్రశేఖర్, ఎంపీడీఓ సౌభాగ్యం, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శకుంతలమ్మ, వైస్ చైర్మన్ పాంషావలి పాల్గొన్నారు.

టీడీపీ, బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి



ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన బీజేపీ కార్యకర్తలు

ఆళ్లగడ్డ: మున్సిపల్ పరిధిలోని పడకండ్లకు చెందిన 17వ వార్డు కౌన్సిలర్ లక్ష్మిదేవి బీజేపీని వీడి భూమా కిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆమెతోపాటు మరో 500 కుటుంబాలు పార్టీలోకి చేరడంతో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. భూమా కిశోర్ రెడ్డి, గంగుల జయసింహారెడ్డి, సింగం వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అంబటి మహేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి..

రుద్రవరం: మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన ముల్లా ఉశేన్ బాషా, అస్సేన్, ఎర్రమాబు, పెద్దమాబు, నడిపిఖశేన్, మాబువలి,సాహెబ్ ఖశేన్, దేవగుడిదుర్బే, మంజిల్ సాహెబ్, మస్తాన్, దేవగుడి రాయుడుతో పాటు మరి కొంతదరు టీడీపీ వర్గీయులు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ సేవాదల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శుద్దుల కృష్ణుడు,డీలర్ ఓబన్న, ప్రసాదరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

మా బలం.. బలగం మీరే

శిరివెళ్ల: మహిళల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మహిళలే బలం, బలగమని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కెంపీడీఓ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ చేయూత సంబరాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 3,258 మహిళలకు చేయూత చివరి విడత కింద రూ.6.11 కోట్ల మెగా చెక్కు అందజేశారు. అనంతరం వైఎస్సార్ చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను గాలికొదిలే చంద్రబాబును నమ్మొద్దని, ఎన్నికలు సమీపిస్తుండటంతో మోసపూరిత వాగ్దానాలతో వస్తారని, మోసపోకండి సూచించారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న జగనన్నను మళ్లీ గెలిపించుకుందామని కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం, ఎంపీపీ నాయక్ వసీం, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షురాలు మందాల రాధిక, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు



వైఎస్సార్ చేయూత సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల

నజీర్, సర్పంచు సాలమ్మ, ఉప సర్పంచు ఇంతియాజ్, రిటైర్డ్ ఎంఈఓ మహబూబ్‌బాషా, సర్పంచులు సుభహాన్, డీ.గుర్రప్ప, జింకల నాగన్న, మేర్వ చిన్న నరసింహారెడ్డి, పెద్ది రమణయ్య, రఘునాథరెడ్డి, దేవస్థానం చైర్మన్ దాదిరెడ్డి తిమ్మరాయుడు, వంకదార సుబ్బ సత్యనారాయణశ్రేష్ఠి, నాయకులు నాగభూషణం రెడ్డి, నరసింహారెడ్డి, ఎంపీడీఓ రాజకుమారి పాల్గొన్నారు.

గోదాముల ప్రారంభం..

శిరివెళ్ల- రుద్రవరం రస్తాలో రూ.2.25 కోట్లతో నిర్మించిన 3 రైతు భరోసా అనుసంధాన వ్యవసాయ గోదాములను బుధవారం ప్రారంభించారు. సహకార సంఘం అధ్యక్షుడు నర్ల రాజశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు మాధవ రెడ్డి, నాగిరెడ్డి, ఏఓ సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



కొత్తపల్లెలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(అర్బన్): అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఏడు గ్రామాల పరిధిలో రూ.4 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు. పోలూరులో రూ.1.20కోట్లు, మునగాలలో రూ.25లక్షలు, రాయమాల్పురంలో రూ.2లక్షలు, కొత్తపల్లెలో రూ.40లక్షలు, అయ్యలూరులో రూ.1.25 కోట్లు, చాపిరేవులలో రూ.70లక్షలు, పాండురంగాపురంలో రూ.10లక్షలు, పుసులూరులో రూ.20లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, బెస్త సంఘం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గిరిబోయిన చంద్రశేఖర్, ఎంపీపీ ప్రభాకర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బసవేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పురుషోత్తం రెడ్డి, నాయకులు తాడి నరేంద్రకుమార్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, అయ్యలూరు రవి కుమార్‌రెడ్డి, చాపిరేవుల సర్పంచ్ బోయరేవుల దేవి, దిబ్బన్న, విజయరాజు పాల్గొన్నారు.

నూతన ధర్మకర్తల మండలి ఏకగ్రీవం



ప్రమాణస్వీకారం చేసిన నూతన ధర్మకర్త మండలి

దొర్నిపాడు: మండలంలోని చాకరాజువేముల గౌరీభోగేశ్వర, చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా బోయిన శ్రీనివాసులు, కమిటీ సభ్యులుగా లింగేశ్వరనాయుడు, నాగిణి, శశికళ, రంగడు, లక్ష్మిరాధ, అశోక్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో లక్ష్మీజనార్దన, గౌరీ నాగేశ్వరస్వామి ఆలయాల చైర్మన్‌గా మధుసూదన్, సభ్యులుగా భాస్కర్‌రెడ్డి, మల్లికార్జున, సరస్వతీ, మౌనిక, సుంకులమ్మ, లక్ష్మిదేవిని ఎన్నుకున్నారు. ఈఓ చంద్రుడు వారితో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల వైస్ ప్రెసిడెంట్ కాకర్ల మోహన్‌నాయుడు,నాయకులు వెంకటసుబ్బనాయుడు, విజయసింహచౌదరి, పుల్లారెడ్డి, సుబ్బయ్య, కంబయ్య, డీలర్ పెద్దన్న పాల్గొన్నారు.